జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

ఖమ్మం

బుధవారం 19-6-2024

పేజీలు :8



## జర్నలిస్టుల ఇండ్ల స్థలాలకోసం

### మరో పోరాటానికి సిద్ధం కండి

- ప్రపంచంలోనే టీజేఎఫ్‌ది ఒక చరిత్ర..
- టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) ఖమ్మం, భద్రాద్రి జిల్లాల విస్తృత స్థాయి సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ
- భారీగా తరలివచ్చిన జర్నలిస్టులు
- పలు కీలకాంశాలపై సుదీర్ఘ చర్చ
- భవిష్యత్ కార్యాచరణపై కసరత్తు

2 లో

## ఆదర్శ్ సురభి కి ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికిన ఖమ్మం నగర పాలక సంస్థ సిబ్బంది





ఖమ్మం కార్పొరేషన్ జూన్ 18 ప్రజాజ్యోతి: పదోన్నతి పై వనపర్తి జిల్లా కలెక్టర్ గా వెళ్తున్న శ్రీ ఆదర్శ్ సురభి, ఐఏఎస్ కి వీడ్కోలు సమావేశము ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయము లో నగరపాలక సంస్థ సిబ్బంది మరియు కాంట్రాక్టర్స్ %డ% కార్పొరేటర్ అందరూ కలిసి ఘనంగా కమిషనర్ ని సత్కరించడం జరిగినది. కమిషనర్ తో వారికి ఉన్నటువంటి అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ కమిషనర్ దగ్గర వారు నేర్చుకున్నటువంటి వాటిని అందరికీ చెప్తూ కమిషనర్ వెళ్లడం కొంత బాధగా ఉన్న పదోన్నతి పై వెళ్లడం సంతోషం కలిగిస్తుందని నగరపాలక సంస్థ సిబ్బంది అందరూ కొని ఆడారు . మేయర్ మాట్లాడుతూ కమిషనర్ తో ఉన్న అనుబంధం మూడు సంవత్సరాలైనా కూడా చాలా తక్కువ రోజులు లో గడిచిపోయినట్టు ఉందని అన్నారు. ఎప్పుడు కమిషనర్ మేయర్ అండర్స్టాండింగ్ తో పని చేశామని నేను మేయర్ ని కమిషనర్ ఐఏఎస్ ఆఫీసర్ అని భావన లేకుండా పనిచేశామని చెప్పడం జరిగినది. కార్పొరేటర్స్ అందరు మాట్లాడుతూ...కమిషనర్ హయాంలో గొల్లపాడు ఛానల్ పై నిర్మించినటువంటి పార్కులన్నీ ఎంతో సుందరంగా సృజనాత్మకతో నిర్మించడం జరిగినదని అన్నారు. మున్సిపల్ ఇంజనీర్స్ మాట్లాడుతూ సార్ ఎప్పటికప్పుడు వారిని గైడ్ చేస్తూ వర్క్ ఎలా తొందరగా కంప్లీట్ చేయాలి ఎలా తక్కువ ఖర్చులో కంప్లీట్ చేయాలి సార్ దగ్గర నేర్చుకుందామని ఎస్సీ డీఈలు చెప్పడం జరిగినది.

క వి ం ష న ర్

చాలా సిసి రోడ్లు మోడల్ మార్కెట్లో ఓపెన్ జిమ్ లో లకారం ట్యాంక్ బండ్ సుందరీకరణ పార్కుల సుందరీకరణ గొల్లపాడు ఛానల్ మీద నోటు వంటి పార్కుల సుందరీ కరణ ఇంకా చాలా అభివృద్ధి పనులు కమిషనర్ హయాంలోని చేశామని చెప్పడం జరిగినది. రెవెన్యూ సిబ్బంది మాట్లాడుతూ...కమిషనర్ కంటే ముందు 22 కోట్లు ఉన్నటువంటి రెవెన్యూ కనెక్షన్ కమిషనర్ ఈ మూడు సంవత్సరాల్లో దాన్ని 30 కోట్లకు పైగా వసూలు చేసేలా ప్రణాళికను రచించి వారి ఆధ్వర్యంలో విభిన్నమైన ఆలోచనలతో టాక్స్ ఎలా వసూలు చేయాలి అనేది ఒక ప్లానింగ్ ప్రకారం వెళ్లి టాక్స్ వసూలు చేపించారని వారికి ఏ అవసరం ఉన్న కమిషనర్ స్వయంగా దాని చూసుకునేవారని చెప్పడం జరిగినది. టౌన్ ప్లానింగ్ సిబ్బంది మాట్లాడుతూ మా మీద ఎన్ని కేసులు వచ్చినా కూడా కమిషనర్ వాటిని ఎలా పరిష్కరించాలో మమ్మల్ని గైడ్ చేస్తూ పని చేయించడం జరిగిందని అన్నారు. కార్యాల సిబ్బంది అందరూ మాట్లాడుతూ కమిషనర్ వెళ్లడం

మిగతా 2లో






## నేడు ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో మంత్రి పొంగులేటి పర్యటన



**కూసుమంచి జూన్ 18 ప్రజా జ్యోతి :** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో బుధవారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా ఖమ్మం రాపర్తి నగర్ బైపాస్ రోడ్ లోని ఉషాహరి కన్వెన్షన్ హాల్లో జరిగే టీయూడబ్ల్యూజే(ఐజేయూ) మూడవ రాష్ట్ర మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. అనంతరం పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలం పర్యటనలో భాగంగా జీళ్ళచెర్వు, కేశవాపురం, ధర్మ తండా, పోచారం, కిష్టాపురం, పాలేరు, ఎర్రగడ్డ తండా, నర్సింహులగూడెం, సంధ్య తండా, లాల్ సింగ్ తండా, గైగొళ్లపల్లి, చౌటపల్లి, బోడియా తండా గ్రామలను సందర్శిస్తారని పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో ప్రజల నుంచి వినతులను స్వీకరిస్తారని పేర్కొన్నారు. కావున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

## ఆర్ఆర్ఆర్ కు మాజీ మంత్రి జానా రెడ్డి సన్మానం

**ఖమ్మం ప్రతినిధి జూన్ 18 ప్రజా జ్యోతి:** సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి ఖమ్మం పార్లమెంట్ సభ్యునిగా అత్యధిక మెజారిటీ తో గెలుపొందిన రామసహాయం రఘురాం రెడ్డి ని హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. రాష్ట్రంలో మొదటి అత్యధిక మెజారిటీ తన కుమారుడు రఘువీర్ రెడ్డి కి రాగా, రెండో అత్యధిక మెజారిటీ ఆర్ఆర్ఆర్ కి రావడం గర్వించదగిన విషయమన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే కాంగ్రెస్ పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే కుటుంబం ఆర్ఆర్ఆర్ కుటుంబం అని జానారెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో నల్గొండ ఎంపీ , జానా రెడ్డి తనయుడు రఘువీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల ఇండ్ల స్థలాలకోసం





**ఖమ్మం జూన్ 18 ప్రజా జ్యోతి.:** దశాబ్ద కాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సాధన కోసం, అక్రిడిటేషన్ల మంజూరు, పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల ఫండ్, జర్నలిస్టుల హెల్త్ కార్డుల సాధన కోసం జర్నలిస్టులు మరో వీరోచిత పోరాటానికి సిద్ధం కావాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ పిలుపునిచ్చారు. టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) ఖమ్మం, భద్రాద్రి జిల్లాల విస్తృతస్థాయి సమావేశం మంగళవారం ఖమ్మంలోని డిపిఆర్‌సి భవనంలో ఘనంగా జరిగింది. ఉమ్మడి ఖమ్మం, భద్రాది జిల్లాల నుండి వందలాదిగా తరలివచ్చిన జర్నలిస్టుల సమావేశానికి టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టియుడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ హజారి, టెంజు రాష్ట్ర అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, టెంజు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణ కుమార్, రాష్ట్ర కోశాధికారి యోగానంద్, రాష్ట్ర సహాయ కార్యదర్శి మేకల కళ్యాణ్ చక్రవర్తి ముఖ్యఅతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో అల్లం నారాయణ మాట్లాడుతూ... టీజేఎఫ్ ఒక చారిత్రక నేపథ్యం కలిగిన జర్నలిస్ట్ యూనియన్ అని అన్నారు. గతంలో ప్రపంచంలోనే మరో దేశంలోనూ ఇలాంటి చరిత్ర నిర్మించబడలేదని అన్నారు. ఇప్పటివరకు జర్నలిస్టుల స్వేచ్ఛ అణచివేత నిర్బంధం హక్కుల సాధన కోసం జరిగిన జర్నలిస్టు ఉద్యమాల్ని చూశామనీ, తెలంగాణ రాష్ట్రంలో ప్రపంచంలోనే మరెక్కడ లేని విధంగా ఒక రాష్ట్ర ప్రజల అస్తిత్వం కోసం పోరు సలిపిన ఘనమైన చరిత్ర టీజేఎఫ్ జర్నలిస్టుల దేనని తెలంగాణ మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మహోన్నతంగా సాగించిన ఉద్యమం టీజేఎఫ్ జర్నలిస్టులకే దక్కుతుందన్నారు. ప్రతికూల పరిస్థితుల్లో చలన శీలంగా ఆలోచించి తెలంగాణ రాష్ట్ర వ్యతిరేకుల మధ్య నిర్మించిన ఒక వీరోచిత పోరాట చరిత్ర టీజేఎఫ్ దేనని అన్నారు. మన జర్నలిస్టులు ఒక చరిత్ర నిర్మాతలని ఆయన అన్నారు. మన యూనియన్ వెనుక ఒక సుదీర్ఘమైన పోరాట చరిత్ర ఉందని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. జర్నలిస్టుల ఉద్యమాల చరిత్రలో పదివేల మందితో ఒక మహాసభ నిర్వహించిన ఘనమైన చరిత్ర మనదేనన్నారు. సభలో పాల్గొన్న 10వేల మంది ప్రజలు కాదని కలం కార్మికులని అంతమంది జర్నలిస్టులతో పోరాడి నిర్మించిన యూనియన్ మనదేనన్నారు. ఢిల్లీలో 2వేల మందితో ధర్నా నిర్వహించి సరికొత్త జర్నలిస్టు ఉద్యమాలకు ఊపిరి ఊదామని అల్లం నారాయణ స్పష్టం చేశారు. ఇంత పెద్ద విజయం సాధించిన యూనియన్ చరిత్ర వెనుక గ్రామీణ ప్రాంత విలేకరులదే ప్రధాన పాత్రని అన్నారు. ఒక వైపు తెలంగాణ అస్తిత్వం కోసం పోరాడుతూనే మరోవైపు ప్రతిపక్ష పాత్ర పోషించామన్నారు. స్వార్థ ప్రయోజనం కోసం రాష్ట్ర సాధనలో తమ పదవులకు రాజీనామా చేయని నాయకుల ఇండ్ల ముందు ధర్నాలు నిర్వహించి వారిని పదవులకు రాజీనామా చేయించిన చరిత్ర కూడా మనదేనన్నారు. కడుపు కొట్టుకొని మన సమస్యలను వదిలి రాష్ట్ర సమస్యలపై పోరాడిన చరిత్ర ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, జర్నలిస్ట్ సంక్షేమ నిధి, అక్రిడిటేషన్లు ఈ నాలుగు అంశాలపై మరో చరిత్రకు, మరో పోరాటానికి జర్నలిస్టులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. తాను మీడియా అకాడమీ చైర్మన్‌గా ఉన్న సమయంలో 100 కోట్లతో జర్నలిస్ట్ సంక్షేమ నిధిని ఏర్పాటు చేసుకున్నామని రూ.15 కోట్లతో మీడియా అకాడమీ భవనం నిర్మించామని అన్నారు. రాష్ట్ర నాయకులు రమణకుమార్ మాట్లాడుతూ.. గత పది సంవత్సరాల కాలంలో తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్‌గా అల్లం నారాయణ జర్నలిస్టు సంక్షేమం కోసం ఎంతో సేవ చేశారని కొనియాడారు. ప్రభుత్వాలు ఏవైనా మీడియా అకాడమీ మాత్రం స్వతంత్ర వ్యవస్థగా పనిచేయాలని రమణ కుమార్ సూచించారు. యూనియన్ రాష్ట్ర కోశాధికారి యోగానంద్ మాట్లాడుతూ... జర్నలిస్టుల సంక్షేమంలో అల్లం నారాయణ సారథ్యంలో సాధించిన విజయాలు అనిర్వచనీయమన్నారు. కోవిడ్ కష్టకాలంలో జర్నలిస్టులను ఆదుకున్న చరిత్ర మనదేనన్నారు. ఇటీవల కాలంలో ఆరు నెలల వ్యవధిలో చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు అందాల్సిన లక్ష రూపాయల సహాయం, కుటుంబ సభ్యులకి అందాల్సిన పింఛన్ గురించి ఖమ్మంలో జరపనున్న మహాసభల సందర్భంగా ఆ యూనియన్ నాయకులు స్పష్టం చేయాల్సిన బాధ్యత ఉందని ఐజేయూ నాయకులను ఉద్దేశించి యోగానంద్ అన్నారు.

### ఖమ్మం జర్నలిస్టుల ఇంటి స్థలాల సమస్యపై మరో ఉద్యమం

ఖమ్మం జిల్లాలో జర్నలిస్టులకు ప్రత్యేకంగా జీవో జారీ చేసి కేటాయించిన 26 ఎకరాల స్థలాన్ని జర్నలిస్టులకు పంచేంతవరకు ఉద్యమించాల్సిందని తెలంగాణ మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ అన్నారు. రెండు రోజుల క్రితం జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కలిసి వినతి పత్రం ఇచ్చి జర్నలిస్టుల పక్షాన కృషిచేసిన ఖమ్మం జిల్లా టీఏడబ్ల్యూజే యూనియన్ అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ ప్రత్యేక చొరవను ఈ సందర్భంగా అల్లం నారాయణ కొనియాడారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ రావు మాట్లాడుతూ... కేవలం సమావేశం ఉందని పిలుపునిచ్చిన 24 గంటల వ్యవధిలో ఇంతమంది జర్నలిస్టులను సమావేశపరిచిన ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల యూనియన్ అధ్యక్ష కార్యదర్శులను కొనియాడారు. జర్నలిస్టులను కంటికి రెప్పలా కాపాడుకుంటామని మారుతి సాగర్ రావు అన్నారు. ఇండ్ల స్థలాల సాధనకు రాష్ట్ర కమిటీ నుండి వచ్చి ఖమ్మం జిల్లా జర్నలిస్టుల ఉద్యమంలో పాలు పంచుకోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. రాష్ట్రంలో ఖమ్మం, హైదరాబాద్, వరంగల్ అర్బన్ ఈ మూడు ప్రాంతాలలో ఇండ్ల స్థలాల పంపిణీలో ఇబ్బందులు ఉన్నాయన్నారు. జీవోలు ఇచ్చి స్థలాలు కేటాయించినా పంపిణీలో నిర్లక్ష్యం జరిగిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కేవలం 16 వేల అక్రిడేషన్లు మాత్రమే ఉంటే తెలంగాణ ఏర్పాటు అయిన తర్వాత ఏకంగా 23 వేల అక్రిడేషన్ కార్డులు సాధించుకున్నామని మారుతి సాగర్ రావు గుర్తు చేశారు. డెస్క్ జర్నలిస్టులకు తప్పకుండా అక్రిడిటేషన్లు ఉండాల్సిందేనన్నారు.

## మున్నేరు నుంచి పాలేరు వరకు గ్రావిటీ కాలువకు ప్రతిపాదన

**పొంగులేటి ప్రసాద్ రెడ్డి వద్ద ఇరిగేషన్ అధికారులు**



**కూసుమంచి జూన్ 18 ప్రజా జ్యోతి:** మున్నేరు నుంచి పాలేరు వరకు గ్రావిటీ కాలువను నిర్మించడం ద్వారా పాలేరు నియోజకవర్గ ప్రజలకు సాగునీరు, తాగునీరుకు ఇబ్బందులు లేకుండా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి వద్ద ఇరిగేషన్ డీఈ రమేష్ రెడ్డి, ఇతర అధికారులు ప్రస్తావించారు. దీనికి పొంగులేటి ప్రసాద్ రెడ్డి సుముఖత వ్యక్తం చేసి ఈ విషయాన్ని తన సోదరుడు, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డితో చర్చించి అమలు చేద్దామని హామీ ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి పొంగులేటి కట్టుబడి ఉన్నారని ప్రసాద్ రెడ్డి తెలిపారు. పాలేరు క్యాంపు కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో సమావేశం అయిన సందర్భంగా పై విషయం చర్చకు వచ్చింది.

## పువ్వాడను కలిసిన మీడియా అకాడమీ చైర్మన్



**ఖమ్మం ప్రతినిధి జూన్ 18 ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి మంగళవారం మాజీ శాసన సభ, శాసన మండలి సభ్యులు పువ్వాడ నాగేశ్వరరావును మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన పువ్వాడ ఇంటికి వెళ్లి పువ్వాడ నాగేశ్వరరావు విజయలక్ష్మి దంపతులను కలిసి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. పువ్వాడ నాగేశ్వరరావు శ్రీనివాసరెడ్డి మంచి మిత్రులన్న విషయం అందరికి విధితమే. రాష్ట్రంలో పరిస్థితులు ఇతరత్రా వ్యవహారాలపై కొద్దిసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా మీడియా అకాడమీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరెడ్డిని పువ్వాడ అభినందించారు.

## ఆదర్శ్ సురభి కి ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికిన ఖమ్మం నగర పాలక సంస్థ సిబ్బంది

(మొదటి పేజీ తరువాయి)

బాధగా ఉన్న పదోన్నతి పై వెళ్లడం తమకు సంతోషం కలిగిస్తుందని మళ్లీ ఖమ్మం జిల్లాకి కలెక్టర్గా రావాలని అందరం కోరుకుంటున్నట్టు మాట్లాడటం జరిగినది . కమిషనర్ మాట్లాడుతూ....నాకు ఇన్ని రోజులు సపోర్ట్ చేస్తూ పనిచేసినందుకు ఖమ్మం నగరపాలక సిబ్బంది అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. నాకు సహకరించినటువంటి మంత్రివర్యులకి, మేయర్ కి, కార్పొరేటర్ కి, అంతే కాంట్రాక్టర్స్ కి, శానిటేషన్ సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. నాకు ఖమ్మం తో ప్రత్యేకమైన అనుబంధం ఉన్నదని, నేను ఇక్కడ ట్రైని కలెక్టర్గా పని చేశానని, ఇక్కడ ఎంప్లాయిస్ దగ్గర చాలా నేర్చుకున్నానని, మళ్లీ ఇక్కడికి మున్సిపల్ కమిషనర్ గా రావడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.

# టి యు డబ్ల్యూ జే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**టియు డబ్ల్యూజే (ఐజేయు) మండల కన్వీనర్ తేళ్ల శ్రీనివాసరావు.**



**కారేపల్లి, జూన్ 18, ప్రజా జ్యోతి:** ఖమ్మం జిల్లా కేంద్రంలో ఈనెల 19 ,20వ తేదీలలో జరిగే టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) 3 వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ యూనియన్ మండల కన్వీనర్ తేళ్ల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో మంగళవారం ఆ సంఘం సభ్యులు, ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం బైపాస్ రోడ్డు సమీపంలోని ఉషా హరి కన్వెన్షన్ హాల్ లో జరిగే ఈ మహాసభలకు యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకులతో పాటు రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ,తుమ్మల నాగేశ్వరరావు, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తదితరులు ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. రెండు రోజులు జరిగే ఈ మహాసభల్లో జర్నలిస్టులకు సంబంధించిన పలు అంశాలపై తీర్మానాలు చేస్తారన్నారు. ఇళ్ల స్థలాలు, ఇండ్లు, హెల్త్ కార్డులు, రైల్వే పాసులు ఉద్యోగ భద్రత తదితర అంశాలపై తీర్మానాలు చేస్తారని తెలిపారు. అంతేకాకుండా దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న సమస్యల పరిష్కారానికి తగిన కార్యాచరణను ఈ మహాసభల్లో రూపొందిస్తారని, అందుకే మండలంలో ఉన్న యూనియన్ సభ్యులు అందరూ ఈ మహాసభలకు హాజరు కావాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు, యూనియన్ సభ్యులు కొండపల్లి వెంకటేశ్వర్లు, ఏపూరి లక్ష్మీనారాయణ, కొత్తూరి శ్రీనివాస్, ముక్కా వెంకటేశ్వర్లు, గుడెల్లి శ్రీనివాస్, చిన్ని ప్రవీణ్ కుమార్, జంగా నరేష్, కేతిమళ్ళ సురేష్, బాణోత్ బాలు నాయక్, భయ్యా నాగేశ్వరరావు, బోడ అశోక్, ఆదెర్ల నాగరాజు, తోకల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# 2025 నాటికి గ్రామా పంచాయతీలను టిబి రహితంగా మార్చుదాం

**కల్లూరు జూన్ 18(ప్రజా జ్యోతి):** మేజర్ గ్రామపంచాయతీలో మంగళవారం జిల్లా టీబీ నిర్మూలన అధికారి డాక్టర్ సుబ్బారావు ఆదేశాల మేరకు, కల్లూరు ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ నవ్య కాంత్ ఆధ్వర్యంలో శాంతినగర్ లో టీబీ వ్యాధి నిర్ధారణ పరీక్షల కార్యక్రమానికి వచ్చిన వృద్ధులు,డయాబెటిక్, బిపి,వారి నుండి కల్లె నమూనాలను సేకరించారు. శాంతినగర్ గ్రామ ప్రజలకు టీబీ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టిబి నోడల్ పర్సన్ జి రామారావు,టిబి చికిత్స సూపర్వైజర్ వై సురేష్ మాట్లాడుతూ 2025 కల్లా టీబీ రహిత తెలంగాణ రాష్ట్రాన్ని నిర్మించడం లక్ష్యంగా పనిచేస్తున్నామని,తల్లాడ ట్రీట్మెంట్ యూనిట్ పరిధిలోని కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రతి గ్రామ పంచాయతీని టిబి ఫ్రీ పంచాయతీగా మార్చాలని, ప్రతి గ్రామపంచాయతీలో టీబీ లక్షణాలున్న వారి నుండి కల్లె నమూనాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలియజేశారు.ప్రతి ఒక్కరూ టీబీ వ్యాధిపై అవగాహన కలిగి ఉండి స్వచ్ఛందంగా ముందుకొచ్చి,టీబీ వ్యాధి లక్షణాలున్న వారు ప్రతి ఒక్కరు కల్లెపరీక్షలు చేయించుకోవాలి అని తెలియజేశారు.

**టిబి వ్యాధి లక్షణాలు**

1) రెండు వారాలపై బడి దగ్గు,జ్వరం రావడం.
2)రాత్రి సమయంలో చెమటలు పట్టడం




3)ఆకలి లేకపోవడం 4)బరువు తగ్గడం

ఈ లక్షణాలు కనిపించినట్లయితే దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఆహార పదార్థాల గురించి తెలియజేశారు. ఈ టీబీ వ్యాధికి సంబంధించిన మందులు,పరీక్షలు పూర్తిగా ఉచితంగా ప్రభుత్వం అందిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిబి ల్యాబ్ సూపర్వైజర్ ఆర్ సంజీవ్ కుమార్, ఏఎన్ఎం రజినీ,ఆశా కార్యకర్త సమాధానం జములమ్మ, మైసమ్మ,వసంత గ్రామస్తులు పాల్గొన్నారు.

# వేతనాలు త్వరగా ఇప్పించాలని మేట్స్ వినతి

**కారేపల్లి, జూన్ 18, ప్రజా జ్యోతి :** తమకు వేతనాలు త్వరగా ఇప్పించాలని కోరుతూ సింగరేణి మండల జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మేట్స్ మంగళవారం ఎంపీడీవో కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మేట్స్ భూక్యా లక్ష్మణ్ మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మండలంలో మొత్తం 70 మంది మేట్స్ ఉన్నామని, తాము మూడు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నామని, అయితే తమకు రెండు సంవత్సరాలుగా వేతనాలు లేక ఇబ్బంది పడుతున్నామని తెలిపారు. పని ప్రదేశాలు దూరంగా ఉన్నా, కొండలు, గుట్టలు ఉన్నా ఉపాధి కూలీల హాజరు దృష్టిలో ఉంచుకొని, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా తాము విధులను సక్రమంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. రెండు సంవత్సరాలుగా జీతాలు లేకపోవడంతో తాము, తమ కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నట్టు తెలిపారు. అందుకే తమకు త్వరగా వేతనాలు



ఇప్పించాలని ఎంపీడీవో కు వినతి పత్రం సమర్పించామన్నారు. ఈ కార్యక్రమంలో మేట్స్ గుగులోత్ దేవేందర్, తేజావత్ సురేష్, గుగులోత్ రాందాస్, ప్రసాద్, బాణోత్ నాగేశ్వరరావు, రాందాస్, కురసం చైతన్య ,బొర్రా రవి తదితరులు పాల్గొన్నారు.




# నులిపురుగుల నివారణ కార్యక్రమం విజయవంతం చేయండి.

**సత్తుపల్లి జూన్18 ప్రజా జ్యోతి ఆర్. సి:** జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం ఈనెల 20వ తేదీన నిర్వహించడం జరుగుతుందని మండల పరిషత్ అధికారి చిన్న నాగేశ్వరరావు మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో టాస్క్ ఫోర్స్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి హాజరైన మండల వైద్యాధికారి డాక్టర్ అవినాష్ మాట్లాడుతూ 1 సంవత్సరం నుండి 19 సంవత్సరాలు వరకు అందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేయటం జరుగుతుందని, మండలంలో 21300 మంది పిల్లలు ఉన్నారని ఈ కార్యక్రమాన్ని మండలా ధికారులు పాఠశాలలో అంగన్వాడీ కేంద్రాలు కాలేజీలలో ప్రతి ఒక్కరు సహకరించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కృష్ణ హెల్త్ సూపర్వైజర్ నరసింహారావు ఏ ఎన్ ఎం లు, ఆశాలు, హెల్త్ అసిస్టెంట్లు దాసరి శ్రీను నాగరాజు తదితరులు ఉన్నారు.

# రుద్రాక్షపల్లి లో గుప్తనిధుల కలకలం...



**సత్తుపల్లి జూన్18 ప్రజా జ్యోతి ..ఆర్. సి:** రుద్రాక్షపల్లి లో గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిగిన సంఘటన సోమవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని రుద్రాక్షపల్లి గ్రామపంచాయతీ లో హనుమంతుడు పురాతన దేవాలయం ఉంది. దాని సమీపాన నాగేంద్ర స్వామి పుట్ట ఉండటంతో... గుప్త నిధులు ఉన్నాయని కొందరు వ్యక్తులు సోమవారం అర్ధరాత్రి గుడి దగ్గరికి వచ్చి పూజలు చేసి తవ్వి పూడ్చి వేశారు... నిధులు తీసుకెళ్ళారా లేదా అనే వివరాలు తెలియాల్సి ఉంది... సుమారు 7 వ్యక్తులు ఆటోలో వచ్చి వెళ్లినట్లు,వారితో పాటు ఇద్దరు స్వామిజీ లు వున్నట్లు స్థానికులు తెలిపారు.

# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి....



**సత్తుపల్లి జూన్18 ప్రజా జ్యోతి,ఆర్సి:** అనుమానస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది... సిఐ కిరణ్ తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని రుద్రాక్షపల్లి గ్రామపంచాయతీ లో గల కొమ్ముగూడెం గ్రామానికి చెందిన పాయం దారయ్య (55) సోమవారం రాత్రి ట్రాక్టర్లతో ఇసుక తోలుతుండగా కాపలా కోసం కొందరు వ్యక్తులు తీసుకెళ్లారు... తెల్లవారుజాము ఇంటికి వచ్చి పడుకోగా తన కుమారుడు కార్తీక్ మంచి నీటిని 11 గంటలకు అందించగా తాగి నిద్రపోయాడు.. సాయంత్రం 4 అవుతుండగా లేవ పోయేసరికి పరిశీలించగా మృతి చెందినాడు. మృతుడి ఒంటిపై గాయాలు ఉండటంతో పోలీసులు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి సిఐ కిరణ్ చేరుకొని మృతి గల కారణాలు పరిశీలిస్తున్నారు. కుమారుడు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నిరుపేదలకే సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**96 మందికి..96 లక్షల కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ...ఎంఎల్ఏ.**





**సత్తుపల్లి జూన్18 ప్రజా జ్యోతి ఆర్‌సి:** నిరుపేదలకే సంక్షేమ ప్రభుత్వాలు కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సత్తుపల్లి మండలానికి 96 మందికి 96 లక్షల కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటే నిరుపేదల ప్రభుత్వము అని ఇచ్చిన హామీల మేరకే సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందుతున్నాయని సత్తుపల్లిలో పట్టభద్రుల ఓట్లలో, ఎంపీ ఎలక్షన్లో ఉత్తమ మెజార్టీ సత్తుపల్లి నియోజకవర్గం నుంచి మంచి సహాయ సహకారాలు అందించారన్నారు. మనకు మంత్రులు తుమ్మల నాగేశ్వరావు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బట్టి విక్రమార్కు లు వారి అండదండలు ఉన్నాయని సంక్షేమ పథకాలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆపటం ఉండదని నియోజకవర్గం ఇంకా అభివృద్ధి చేసేందుకు ఇంకా కృషి చేస్తానని, రాబోయే స్థానిక ఎంపీటీసీ, ఎంపీపీ ఎలక్షన్లో కూడా ఇదే మెజారిటీ చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ యోగేశ్వరరావు ఆర్ ఐ లు జానీ మియా నరేష్ ల తో పాటు చల్లగుండ్ల నరసింహారావు గాదె చెన్నారావు గ్రాండ్ మౌలాలి కమల్ పాష దోమ ఆనంద్ గొర్లమారి రామ్మోహన్ రెడ్డి కొప్పుల నరేందర్ రెడ్డి పింగళి సామేలు గఫార్ చల్లారి వెంకటేశ్వరరావు రమేష్ కంటే నాగలక్ష్మి కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పురుగు మందు తాగిన యువకుడు చికిత్స పొందుతూ మృతి



**కారేపల్లి, జూన్ 18, ప్రజాజ్యోతి :** మద్యం మత్తులో ఓ యువకుడు కలుపు మందు సేవించి, చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన సింగరేణి మండలంలో చోటుచేసుకుంది. మృతుడి నాయనమ్మ లావుడియా శాంతమ్మ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని మేకల తండా గ్రామానికి చెందిన తన పెద్ద కుమారుడు వీరన్న కుమారుడైన ప్రకాష్ (18), తల్లి చిన్నతనంలోనే చనిపోవడం, తండ్రి ఏదో కారణాలవల్ల జైల్లో ఉండటంతో తన వద్దనే పెరుగుతున్నాడు. ఈ క్రమంలో ఐదు సంవత్సరాల క్రితం మద్యానికి బానిసైన ప్రకాష్ ఈనెల 1వ తేదీన రాత్రి ఒంటి గంట సమయంలో ఇంట్లోని కలుపు మందు సేవించాడు. ఈ విషయాన్ని మద్యం మత్తులో ఉండి తన రెండవ కుమారుడైన చందర్ కు ఫోన్ చేసి చెప్పాడు. విషయాన్ని చందర్ మాకు తెలపగా, అందరం కలిసి వెంటనే కారేపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాం. అప్పటినుండి అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మంగళవారం మృతి చెందాడు. మద్యానికి బానిసై కలుపు మందు సేవించిన అతని మృతిపై తమకు ఎలాంటి అనుమానం లేదని లావుడియా శాంతమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై ఎన్. రాజారామ్ తెలిపారు.

# కృషి విజ్ఞాన కేంద్రం, వైరాలో పీఎం కిసాన్ 17వ విడత లైవ్ టెలికాస్ట్

**వైరా, జూన్ 18 ( ప్రజా జ్యోతి):** కృషి విజ్ఞాన కేంద్రం వైరా నందు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిఎం కిసాన్ సమ్మాన్ యోజన ద్వారా 17వ విడత రైతులకు అందించే పెట్టుబడి సాయం అర్హులైన ఒక్కో రైతు ఖాతాలోకి 2000 రూపాయలు జమ చేసే కార్యక్రమాన్ని లైవ్ టెలికాస్ట్ ద్వారా రైతులకు చూపించడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా దేశంలో తొమ్మిది కోట్ల 26 లక్షల మంది లబ్ధిదారులకు 20 వేల కోట్లు రూపాయలు బదిలీ అవుతున్నవి. ఖమ్మం జిల్లాలో 1.70 లక్షల మంది లబ్ధిదారులు ఉండగా వీరికి ఇప్పుడు రూపాయలు రెండువేల చూపున 34 కోట్లు జమ అవుతున్నాయి. ఈ కార్యక్రమంను సాయంత్రం 5 గంటలకు ప్రత్యక్షంగా ఖమ్మం జిల్లా రైతులు కృషి విజ్ఞాన కేంద్రం, వైరా నందు వీక్షించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఖమ్మం జిల్లా వ్యవసాయ అధికారి ఎం. విజయనిర్మల పాల్గొని రైతులు పీఎం కిసాన్ ద్వారా లబ్ధి పొంది వ్యవసాయంలో మంచి దిగుబడులు సాధించాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి బీవీ రమణ పాల్గొని రైతులు ఆహార ధాన్యాలతో పాటు కూరగాయల సాగు మరియు ఇతర ఉద్యాన పంటలో వేసుకొని వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని కార్యక్రమంలో వైరా



వెటర్నరీ డాక్టర్ రాకేష్ మాట్లాడుతూ రైతులు వ్యవసాయంతో పాటు గొర్రెల పెంపకం, డైరీ కోళ్ల పెంపకం సమగ్రంగా సమీకృత వ్యవసాయం చేయాలని రైతులకు కార్యక్రమంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధన మరియు విస్తరణ సలహా నెంబర్ రామ ప్రతాప్ మాట్లాడుతూ రైతులు చిరుధాన్యాల వైపు మొగ్గు చూపాలని కోరారు. కార్యక్రమంలో కృషిజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం, వైరా కోఆర్డినేటర్ డాక్టర్. కె.రవి కుమార్, శాస్త్రవేత్తలు డాక్టర్. జెస్సీ సునీత. డబ్లు,ఫనీ, కె.వి.కె సిబ్బంధి పాల్గొన్నారు. కార్యక్రమంలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని లైవ్ టెలీకాస్ట్ ని వీక్షించారు.

# మట్టి మాఫియా..పత్రికా విలేఖరికి బెదిరింపులు

**బైండోవర్ చేసిన తాసిల్దార్.. మరోసారి జరిగితే లక్ష రూపాయలు జరిమానా.**



**తిరుమలయపాలెం, జూన్ 18, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండలం ముజాహిద్ పురం గ్రామం నుంచి అక్రమంగా మట్టి తరలిస్తున్న వ్యక్తులపై తాసిల్దార్ బైండోవర్ కేసు నమోదు చేశారు. తిరుమలాయపాలెం మండలానికి చెందిన పత్రికా విలేకర్ అక్రమ మట్టి తరలింపు విషయం తెలుసుకొని ఫోటోస్ తీస్తుండగా ఓ ఇద్దరు వ్యక్తులు గుండెబోయిన వీరయ్య, గుండెబోయిన రమేష్ లు మట్టి తోలకాలపై ప్రశ్నించిన పత్రికా విలేకర్ కొలిశెట్టి వేణును బెదిరింపులకు పాల్పడి అసభ్య పదజాలంతో దూషించడంతో తాసిల్దార్ కార్యాలయంలో, స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో అధికారులు స్పందించి వారి ఇరువురుపై బైండోవర్ కేసు నమోదు చేయడంతో పాటు మరోసారి జరుగుతే లక్ష రూపాయల జరిమానా విధిస్తామని చెప్పి కేసు నమోదు చేయడం జరిగింది.

# యల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే మట్టా రాగమయి..



**తల్లాడ, జూన్ 18 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడకు చెందిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, నీలాద్రి ఆలయ డైరెక్టర్ దగ్గుల నాగిరెడ్డి, ప్రముఖ పాల వ్యాపారి దగ్గుల వెంకటేశ్వర రెడ్డి పొలంలో యల్లమ్మ తల్లి గుడి వద్ద మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన నాగిరెడ్డి సోదరులు కుటుంబ సభ్యులను ఆమె ఆప్యాయంగా పలకరించారు. అదేవిధంగా కార్యక్రమానికి వివిధ పార్టీల నాయకులు రెడ్డెం వీరమోహన్ రెడ్డి, గోపిశెట్టి వెంకటేశ్వరరావు, దగ్గుల రాజశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కొండలరావు, నాయకులు దుండేటి వీరారెడ్డి, రాయల రాము, తుమ్మలపల్లి రమేష్, పొట్టేటి జనార్దన్ రెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, మారెళ్ళ మల్లికార్జున రావు, తాళ్ల జోసెఫ్, కొమ్మినేని వెంకటేశ్వరరావు(కె.వి), పొన్నం కృష్ణయ్య, గోవిందు శ్రీనివాసరావు ట్రాక్టర్, వడ్డే రామారావు, పగడాల లచ్చిరెడ్డి, కేతేపల్లి భాస్కరరావు, బొడ్డు వెంకటేశ్వరరావు, రావుల గోపి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# 'ప్రియాంక' సేవలు ప్రశంసనీయం

**బదిలీ కలెక్టర్ వీడ్కోలు కార్యక్రమంలో భద్రాద్రి జడ్పీ చైర్మన్ కంచర్ల**

భద్రాద్రి కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్‌గా ఇన్నాళ్లు విధులు నిర్వహించిన డాక్టర్ ప్రియాంక సేవలు ప్రశంసనీయమైనవని జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు పేర్కొన్నారు. బదిలీపై వెళ్తున్న కలెక్టర్ ప్రియాంక దంపతులను కొత్తగూడెంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రియాంక దంపతులను శాలువాతో సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలను జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించడంలో కలెక్టర్‌గా ప్రియాంక కీలకపాత్ర పోషించారని గుర్తుచేశారు. ఇటు ప్రజలకు, అటు అధికారులకు దిశానిర్దేశం చేస్తూ, ఎక్కడా ఎటువంటి ఇబ్బందులూ కలుగకుండా ఎన్నికలను సమర్థంగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో కూడా ఆమె ఇలాగే ఉత్తమ సేవలందించాలని, ప్రజలకు మరింత మంచి చేయాలని, అందరి మన్ననలూ పొందాలని ఆకాంక్షించారు. నాయకులు ఆళ్ల మురళి, నాని, భూక్యా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డికి ఘన స్వాగతం పలికిన జర్నలిస్టులు



**ఖమ్మం టౌన్ న్ జూన్ 18 ప్రజాజ్యోతి.:** టి యు డబ్ల్యు రాష్ట్ర మూడో మహాసభలు ఖమ్మం లో జరుగుతున్న సందర్భంగా మహాసభల్లో పాల్గొనేందుకు వచ్చిన ఐజ యు జాతీయ అధ్యక్షులు మీడియా అకాడమీ చైర్మన్ కె శ్రీనివాసరెడ్డి కి ఆయనతో పాటు వచ్చిన అతిథులకు టి యు డబ్ల్యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఘన స్వాగతం పలికారు. ఖమ్మంలోని ఉషా హరి కన్వెన్షన్ హాల్లో ఈనెల 19 20 రెండు రోజులపాటు రాష్ట్ర మూడో మహాసభలు జరగనున్నాయి. శ్రీనివాసరెడ్డి తో పాటుగా టియు డబల్యూ జెఐజెయు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు నగునూరి శేఖర్ విరహతలి తోపాటుగా పలువురు అతిథులకు ఘనంగా స్వాగతం పలికారు. టి యు డబ్ల్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు కే రామనారాయణ నేతృత్వంలో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి తో పాటుగా అతిథులకు ఘనంగా సత్కరించారు.

## 100 రోజులు.. 46 లక్షల మంది భక్తులు

స్వర్ణగిరీశుడి దర్శనం ప్రారంభమై వంద రోజులు పూర్తయ్యిందని, క్షేత్రానికి ఇప్పటి వరకు 46లక్షల మంది భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకున్నారని స్వర్ణగిరి వేంకటేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త మానేపల్లి రామారావు తెలిపారు. ఆలయ ప్రతిష్ట చేసి వంద రోజులు పూర్తయిన సందర్భంగా ఆలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర నలుమూల నుంచే గాక దేశ, విదేశాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారని వివరించారు. ఇప్పటివరకు వివిధ ట్రస్ట్‌ల ద్వారా రూ.12.49కోట్ల ఆదాయం సమకూరిందని వెల్లడించారు. ఆలయానికి వచ్చే ప్రతి పైసా భక్తుల కోసమే ఖర్చు చేస్తామని, ఒక్క పైసా దుర్వినియోగం చేయబోమని తెలిపారు. దేశంలోనే ఆధునిక ఆర్కిటెక్చర్‌లో అయోధ్య రామమందిరం తర్వాత స్వర్ణగిరి రెండో స్థానంలో నిలిచిందన్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి ఇబ్బందులు లేకుండా వచ్చే నెలలో కాటేజీలు ప్రారంభించనున్నట్లు తెలిపారు. భక్తుల భద్రత కోసం పోలీసులతో సమన్వయం చేసుకుంటున్నామని, సీసీ కెమెరాలు, స్కానర్లు ఏర్పాటు చేస్తామన్నారు. స్వర్ణగిరీశుడికి ఆర్జిత సేవలు ఇకపై పూర్తిస్థాయిలో భక్తులకు అందుబాటులో ఉండనున్నట్లు రామారావు తెలిపారు. షోడశోపచార సేవల్లో భాగంగా ఉదయం 5గంటల ప్రారంభమయ్యే సుప్రభాత సేవ మొదలుకొని ఏకాంత సేవ వరకు 16 ఆర్జిత సేవలను వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ బుకింగ్ చేసుకోవచ్చన్నారు. సేవల బుకింగ్ కోసం భక్తులు క్యూలైన్లలో వేచి ఉండాల్సిన అవసరం లేకుండా వెబ్‌సైట్ ద్వారా బుక్ చేసుకోవచ్చన్నారు. మధ్యాహ్నం 1.30గంటల నుంచి 2.30గంటల వరకు మాత్రమే విరామం ఉంటుందని.. శని, ఆదివారాల్లో ఉదయం 8గంటల నుంచి రాత్రి 9గంటల వరకు నిరంతరాయంగా స్వామివారిని దర్శించుకోవచ్చన్నారు. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మానేపల్లి రామారావు తెలిపారు. తాము ఊహించిన దానికంటే పది రెట్లు అధికంగా భక్తులు వస్తున్నారని, రోజురోజుకు సదుపాయాలు మెరుగుపరుస్తున్నామని పేర్కొన్నారు.

# నేటి నుండి టియూడబ్ల్యూజె రాష్ట్ర మహాసభలు







- ప్రారంభించనున్న సమాచార శాఖా మంత్రి పొంగులేటి
- ముఖ్యఅతిథిగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,
- అతిథిగా మీడియా అకాడమి చైర్మన్ శ్రీనివాసరెడ్డి
- హాజరు కానున్న 300 మంది ప్రతినిధులు

**ఖమ్మం ప్రతినిధి జూన్ 18 ప్రజా జ్యోతి:** టియూడబ్ల్యూజె(ఐజెయు) రాష్ట్ర తృతీయ మహాసభలు ఖమ్మం నగరంలోని ఉషా హరి కన్వెన్షన్‌లోని అమరజీవి అమర్‌నాథ్ ప్రాంగణంలో నేటి నుండి రెండు రోజుల పాటు అట్టహాసంగా జరుగనున్నాయి. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండే గాక దేశంలోని పలు రాష్ట్రాల నుండి సుమారు 300 మంది ప్రతినిధులు ఈ మహాసభలకు హాజరు కానున్నారు. మంగళవారం నాటికే తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, పూర్వ అధ్యక్షులు దేవులపల్లి అమర్, జాతీయ అధ్యక్షులు బల్విందర్ జమ్ము, స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎస్ఎన్ సిన్హా, జాతీయ కార్యదర్శులు వై.నరేంద్రారెడ్డి, సోమసుందర్, కల్లూరి సత్యనారాయణ, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు నగునూరి శేఖర్, విరాహత్ అలీ ఖమ్మం చేరుకున్నారు. రాష్ట్ర మహాసభలను రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం ఉదయం పది గంటలకు ప్రారంభించనున్నారు. ఈ సభలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరు కానున్నారు. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, రాజ్యసభ సభ్యులు రేణుకాచౌదరి, వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారధిరెడ్డి, మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, ఎంఎల్‌సి తాతా మధు, మేయర్ పునుకొల్లు నీరజ, జెడ్పీ ఛైర్మన్ లింగాల కమల్‌రాజ్, తానా మాజీ అధ్యక్షులు జయశేఖర్ తాళ్లూరి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు హాజరుకానున్నారు. ఈ సభలో మీడియా అకాడమి ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, టియూడబ్ల్యూజె మాజీ జాతీయ అధ్యక్షులు దేవులపల్లి అమర్, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు నగునూరి శేఖర్, విరాహత్ అలీ ప్రసంగించనున్నారు. గురువారం జరిగే ముగింపు సభకు రాష్ట్ర డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించనున్నారు. ఆ సభలో జర్నలిస్టుల సమస్యలపై విస్తృతంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందించనున్నారు. ఈ సభలో 12 తీర్మానాలను ఆమోదించనున్నారు.

**- ఘనంగా ఏర్పాట్లు**

రాష్ట్ర మహాసభలకు ఆహ్వాన సంఘం ఘనంగా ఏర్పాట్లు చేసింది. టియూడబ్ల్యూజె రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రాం నారాయణ ఆధ్వర్యంలో ఆహ్వాన సంఘం అధ్యక్షులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ కూరపాటి ప్రదీప్, ప్రధాన కార్యదర్శి వనం వెంకటేశ్వర్లు, కోశాధికారి ఏనుగు వెంకటేశ్వరరావు నేతృత్వంలోని కమిటీ ఘనంగా ఏర్పాట్లను పూర్తి చేసింది. వచ్చిన అతిథులకు సౌకర్యాలతో పాటు సభా నిర్వహణకు అవసరమైన సకల ఏర్పాట్లను ఆహ్వాన సంఘం పూర్తి చేసింది. మహాసభల విజయవంతానికి 8 సబ్ కమిటీలు నిమగ్నమై పని చేస్తున్నాయి.

# దడ పుట్టిస్తున్న కూరగాయల ధరలు



బెల్లంపల్లి, జూన్ 18 : కూరగాయల ధరలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. వేసవిలో దిగుబడి తక్కువ ఉండడంతో కూరగాయల ధరలు పెరుగుదలకు ప్రధాన కారణంగా చెప్పవచ్చు. రైతులు ఇతర పంటల సాగు వైపు మొగ్గుచూపడంతో కూరగాయలు సాగు తగ్గిపోయింది. ఇతర ప్రాంతాల నుంచి కూరగాయలను దిగుమతి చేసుకుంటుండడంతో రవాణా ఖర్చులతో కూరగాయల ధరలకు రెక్కలొస్తున్నాయి. గడిచిన 15 రోజుల వ్యవధిలో కూరగాయల ధరలు మూడింతలు పెరగడంతో సామాన్య ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

**-వేసవి కాలం ప్రభావం**

వేసవి కాలంలో దిగుబడులు తగ్గిపోవడంతో ధరలపై తీవ్ర ప్రభావం చూపుతుందని వ్యాపారులు చెబుతున్నారు. సీజన్‌లో రోజు దాదాపు 800 నుంచి 1000 క్వింటాళ్ల వరకు కూరగాయలు దిగుమతి అవుతాయని, ప్రస్తుతం రోజుకు 400 నుంచి 500 క్వింటాళ్లు మాత్రమే వస్తున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. వీటిలో కొన్ని కూరగాయలు ఇతర ప్రాంతాల నుంచి హోల్‌సేల్ వ్యాపారులు దిగుమతి చేసుకుంటున్నారు. స్థానిక మండలాల నుంచి కూరగాయలు తక్కువ మొత్తంలో మార్కెట్‌కు చేరుతుండడంతో ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నారు. ఏప్రిల్, మే నెలలో అధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో రైతులు సాగు చేసిన కూరగాయలు చీడ పురుగుల బెడదతో దిగుబడి పూర్తిగా తగ్గిపోయిందని కూరగాయల విక్రయదారులు చెబుతున్నారు. పెట్టుబడి ఖర్చులు అధికమవడం, దిగుబడి గణనీయంగా తగ్గిపోవడంతో గిట్టుబాటు ధర రావడం లేదని రైతులు వాపోతున్నారు కూరగాయల ధరలు పెరిగిపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. కొన్ని రోజుల క్రితం రూ. 200కు వారానికి సరిపడ కూరగాయలు వచ్చేవి. ఇప్పుడు రూ. 400 నుంచి 500లు పెడితేనే కూరగాయలు వస్తున్నాయి. పెరిగిన ధరలతో కూరగాయలను కొనలేకపోతున్నాం.

కొత్తిమీర గత నెలలో పావుకిలో రూ.40 ఉండగా ప్రస్తుతం రూ.160కు చేరింది. ఆకుకూరలు 2 కట్టలకు రూ.10 ఉండగా ప్రస్తుతం రూ.20 నుంచి 30కి అమ్ముతున్నారు. ఇలా కూరగాయల ధరలు పెరగడంతో సామాన్య ప్రజలు ఆందోళన చెందుతున్నారు.